www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

# ఎంసెట్‌కు 2,74,752 దరఖాస్తులు

జేఎన్టీయూకే, ఏప్రిల్ 13: ఎంసెట్‌కు 2,74,752 దరఖాస్తులు వచ్చినట్లు ఏపీ ఎంసెట్ చైర్మన్, జేఎన్టీయూకే ఇన్‌చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ రామకృష్ణారావు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో 1,98,109 మంది, అగ్రికల్చర్ మెడికల్ విభాగంలో 75,549 మంది, రెండు విభాగాలకు కలిపి 1094మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. రూ.5 వేలు అపరాధ రుసుముతో ఈనెల 16 వరకూ, రూ.10వేల అపరాధ రుసుముతో 21వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈనెల 18 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. పూర్తి వివరాలకు 0884-2340535, 2356255 లలో లేదా apeam-cet18@gmail.com కు మెయిల్ చేయాలని సూచించారు.